ChimataMusic.com
Patha Patala Parnasala

# ఇక్కడే కలుసుకున్నాము.. ఎప్పుడో కలుసుకున్నాము

చిత్రం: జీవితం (1973)

పాడినవారు: రామకృష్ణ, సుశీల

సంగీతం: రమేష్ నాయుడు

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

ఓ.. ఒహో..

ఆ.. అహా..హ హ

ఒహో..హో..హో

ఆహా..హా..ఆ

ఇక్కడే కలుసుకున్నాము.. ఎప్పుడో కలుసుకున్నాము

ఏ జన్మలోనో.. ఏ జన్మలోనో.. ఎన్నెన్ని జన్మలలోనో

ChimataMusic.com
Patha Patala Parnasala

ఇక్కడే కలుసుకున్నాము.. ఎప్పుడో కలుసుకున్నాము

చరణం 1:

నీల నీల గగనాల మేఘ తల్పాలపైన

పారిజాత సుమసౌరభాల కెరటాలలోన

నీ చేయి నా పందు వెన్నెల దిండుగా

నీ రూపము నా గుండెలో నీడగా

కలలన్నీ వడబోసి.. కలలన్నీ వడబోసి..

కౌగిలిలో పరిచేసి

ఇక్కడే కలుసుకున్నాము.. ఎప్పుడో కలుసుకున్నాము

చరణం 2:

నాటి జన్మలో ఓ చెలీ.. నా చరణాల వాలి నీవున్నావు

జన్మజన్మలకీ నా స్వామీ.. నీ చరణదాసినని అన్నాను

అంతలో.. నిను చేరదీసి నేనేమన్నాను?

ఊర్వశీ.. నా ఊపిరిలో నీవున్నావని అన్నావు

ఆనాటి అనుబంధం.. ఈనాటి మన బంధం

ఆనాటి అనుబంధం.. ఈనాటి మన బంధం

ఇక్కడే కలుసుకున్నాము.. ఎప్పుడో కలుసుకున్నాము

ChimataMusic.com
Patha Patala Parnasala